- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పలు హోటళ్లలో కల్తీ ఆహారం
- కుళ్లిన మాంసం, కోడిగుడ్లు, కూరగాయలతో వంటకాలు
- అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- జిల్లాలో విచ్చలవిడిగా వెలుస్తున్న పాస్ట్‌ఫుడ్ సెంటర్లు
- 10వేలకుపైగా చిన్నాపెద్ద హోటళ్లు
- ప్రతీరోజూ లక్షల్లో వ్యాపారం
- తనిఖీలు చేపట్టని అధికారులు
- కల్తీ ఆహారంతో అనారోగ్యాల పాలవుతున్న ప్రజలు

# కల్తీ ఆహారంతో.. ఆరోగ్యానికి చేటు

## ప్రమాద ఘంటికలు మోగిస్తున్న హోటళ్లు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, ఆంధ్రప్రభ: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పలు హోటళ్లలో పాడైన మాంసం, కోడి గుడ్లు.. కుళ్ళిపోయిన కూరగాయలతో వంటకాలు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలి కాలంలో జిల్లాలో అనేక హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు. దాబాలు వెలిశాయి. పలుచోట్ల నాసిరకం, కల్తీ పదార్థాలు, సరుకులతో వంటలు తయారు చేస్తున్నారని, వీటిని తిన్న అనేక మంది ప్రజలు అనారోగ్యం పాలై ఆసుపత్రుల పాలవుతున్నారని తెలుస్తోంది. ఇంత జరుగుతున్న తనిఖీలు నిర్వహించాల్సిన సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవటం లేదని, దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**జిల్లా స్థాయి ఫుడ్ ఆఫీసర్ల విభాగంఅయితే..**

జిల్లా స్థాయి ఫుడ్ ఆఫీసర్ల విభాగం, జీహెచ్ఎంసీ ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదని, జిల్లాలో అనేక హోటళ్ల తీరుపై ఫిర్యాధులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదని, దీంతో జిల్లా వ్యాప్తంగా పరిస్థితి అదుపుతప్పిందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలు యాప్‌ల ఆధారంగా ఇళ్లకు ఫుడ్ చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. జిల్లాలో కొన్ని పేరు పొందిన హోటళ్లు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రయిస్తున్నాయి. కానీ సాధారణ హోళ్లు, ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. చాలామంది యాజమానులు ఒకేసారి మటన్, చికెన్ పట్టుకువచ్చి ఫ్రీజ్‌లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్‌లు కూడా సరిగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్‌కు బూజు వచ్చి కుళ్లిపోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలాలతో వేడివేడిగా వండించి ప్రజలకు ఆహారంగా అందిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడిగుడ్లను తీసుకొచ్చి హోటల్‌కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారని, ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### హోటళ్లలో అడుగు పెడితే ఒట్టు..



జిల్లా ఆహార తనిఖీ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటళ్ల వైపు కన్నెత్తి చూడడంలేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని కొన్ని పెద్ద పెద్ద హోటళ్లు, దాబాల యజమానులు అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని జిల్లా ఆహార తనిఖీ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్తే.. తమకు ఫిర్యాదులు అందిన వెంటనే హోటళ్లను తనిఖీలు చేస్తున్నామని బదులిస్తున్నారు. జిల్లాలో సుమారు 10 వేలకుపైగా చిన్న పెద్ద హోటళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, జిల్లాలోని హోటళ్లలో తనిఖీలు నిర్వహించకపోవటానికి గల కారణాలపై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ఆంధ్రప్రభ ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించగా పొంతనలేని సమాధానాలు వచ్చాయి. సమయం ఉన్నప్పుడు తనిఖీలు చేస్తున్నామని, ఫిర్యాదు అందితేనే తనిఖీలు చేపడుతున్నామని పేర్కొనడం గమనార్హం. ఇప్పటివరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్, మేడ్చల్ మండలంతో పాటు అనేక ప్రాంతాల్లో ఫిర్యాదుల మేరకు కొన్ని హోటళ్లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హోటళ్లలో నిత్యం తనిఖీలు చేపడుతూ.. తమ ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అదేసమయంలో నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హోటళ్లకు వత్తాసు పలికే అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### తినే ముక్క భద్రమేనా...

జిల్లాలోని పలు నాన్‌వెజ్ హోటళ్లలో వంటకాల తీరు చూస్తుంటే తినే ముక్క భద్రమేనా అనే పరిస్థితి నెలకొంది. మనం తింటున్న మాంసం ఎంత భద్రం? ఇది జిల్లా వ్యాప్తంగా హోటళ్లలో భోజనం చేస్తున్న సవాలక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో భోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. కక్కుర్తితో రోగాలు వచ్చిన జీవాలను దళారుల ద్వారా తీసుకొచ్చి కల్తీ మాంసం అమ్ముతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం అధికారుల దాడుల్లో కళ్లు బైర్లు కమ్మే నిజాలు బయటపడ్డాయి. జిల్లా పరిధిలోని మేడ్చల్, శామీర్‌పేట, కీసర, కుషాయిగూడ, ఉప్పల్, నాగారం, కాప్రా తదితర ప్రాంతాల్లో కుళ్లిన మాంసం, చికెన్ ఇస్తున్నట్లు గుర్తించారు. ఆ హోటళ్లను సీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క హోటల్‌పై సంబంధిత అధికారులు దాడి చేసిన దాఖలాలు లేవని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు హోటళ్లల్లో నిత్యం తనిఖీలు నిర్వహించి మెరుగైన ఆహారం అందించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**కందుకూరు, జులై 6 (ఆంధ్రప్రభ) :** రైతుల సమస్యలు పరిష్కరించకుండానే భూమిని ఎలా ఆధీనంలో తీసుకుంటారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండలం సార్లరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోతుబండ తండాలో, ఫోర్త్ సిటీ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని నిరసన చేపట్టిన కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా రీ సర్వే చేసి రైతులను న్యాయం చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. అభివృద్ధి పేరుతో రైతు భూమిని తీసుకుంటే, న్యాయమైన నష్టపరిహారం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదుపరి కార్యక్రమంలో మంగల్లి గడ్డ తండా రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రవీణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, లక్ష్మీ నరసింహ రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, దేవరశెట్టి చంద్రశేఖర్, మేఘనాథ్ రెడ్డి, తాండ్ర ఇందిరా దేవేందర్, కాకి ఇందిరా దశరథ ముదిరాజ్, దామోదర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, పొట్టి ఆనంద్, దేవీలాల్, బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్, గుండాల సురేష్, పొన్నం అంజయ్య, బేగర్ కంచ సర్పంచ్ వెంకటేష్ నాయక్, ఉప సర్పంచ్ శివ ముదిరాజ్, కురుమిద్ద గ్రామం సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీ రాములు ముదిరాజ్, తేరేటి రాజు ముదిరాజ్, కాకి రవీందర్ ముదిరాజ్, అరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద క్రైస్తవులకు సబ్సిడీ యూనిట్లు

- ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద కుట్టు మిషన్లు, ఈ బైక్‌లు, ఈ స్కూటీలు
- ఈ నెల 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం
- సద్వినియోగం చేసుకోవాలి
- మైనారిటీ శాఖ అధికారి కె.నవీన్ రెడ్డి

**ఆంధ్రప్రభ, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

పేద క్రైస్తవ మైనారిటీలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.నవీన్ రెడ్డి తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపడమే ఈ పథకం లక్ష్యమని, అర్హులైన అభ్యర్థులు తమ ఉపాధి లేదా వ్యాపార అవసరాలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 18 వరకు గడువు అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారిక పోర్టల్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

**అందించే సబ్సిడీ యూనిట్లు...**

ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్‌లో భాగంగా కుట్టు మిషన్లు, ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, మోటార్ బైక్ యూనిట్లు అందించనుంది. అదనంగా చిన్న కిరాణా షాపులు, టిఫిన్ సెంటర్లు, ఫ్యాన్సీ స్టోర్స్ వంటి వ్యాపారాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయనుంది. ఇంట్లోనే స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు కుట్టు మిషన్లు, డెలివరీ బాయ్స్, వర్కింగ్ ఉమెన్, చిన్న వ్యాపారులకు పర్యావరణహిత రవాణా కోసం ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, మార్కెటింగ్, సేల్స్ రంగాల్లో ముందుకు సాగాలనుకునే యువతకు మోటార్ బైక్‌లను అందజేస్తారు.

**దరఖాస్తు ఇలా చేసుకోవాలి...**

21 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన పేద క్రైస్తవ అభ్యర్థులు పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల లోపు వార్షిక కుటుంబ ఆదాయం ఉండాలి. వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ఎంపిక చేసి, కావాల్సిన యూనిట్ వివరాలు నమోదు చేయాలి. అడిగిన ధృవపత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేసిన అనంతరం దరఖాస్తు సబ్మిట్ చేయాలి. వచ్చే అక్నాలెడ్జ్‌మెంట్ ప్రింట్ అవుట్ భద్రపరుచుకోవాలి. మరిన్ని వివరాలకు 040-23391067 నెంబర్‌లో సంప్రదించవచ్చని అధికారి తెలిపారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

నేను శ్రీమతి సజ్జన్ శెట్టి శ్రీదేవి భర్త సజ్జన్ శెట్టి సురేష్, సుమారు 50 సంవత్సరాల వయస్సు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 5-5-190/16పి, పటేల్ నగర్, నాంపల్లి, హైదరాబాద్. ఆధార్ నెం. 2215 4882 2107. నేను రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, గండిగూడ గ్రామం మరియు ఘనిసిమియగూడ గ్రామపంచాయతీ, "ఇన్ గ్రీన్ సిటీ మెగా టౌన్‌షిప్ ప్రైవేట్ లిమిటెడ్"లో గల సర్వే నెం. 20లోని, 100 చదరపు గజాలు లేదా 83.68 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ నెం.731/పార్ట్‌కు సంపూర్ణ యజమానిని మరియు స్వాధీనదారురాలిని. అసలు అమ్మకం దస్తావేజు పత్రం నెం. 3578/2006. సుమారు 15/03/2010న, నేను ఇల్లు మారుతున్నప్పుడు సదరు పత్రం నాచేత పోయినది/దొరకడంలేదు. నేను ఎంతగానో ప్రయత్నించి, క్షుణ్ణంగా వెతికినా దాని ఆచూకీ లభించలేదు. ఎవరికైనా దొరికితే దయచేసి పై చిరునామాకు లేదా శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు లేదా 7729807773 నెంబరుకు తిరిగి ఇవ్వగలరు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 15-07-2026న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942523216 | యాదవల్లి జి దేవి |
| 2 | జూబ్లీహిల్స్ | 103942523224 | యాదవల్లి శ్రీనివాసులు |
| 3 | జూబ్లీహిల్స్ | 103942523287 | బర్లపల్లి కె రెడ్డి |
| 4 | జూబ్లీహిల్స్ | 103942523341 | భూపాల్ ఆర్ మాధవి |
| 5 | జూబ్లీహిల్స్ | 103942523343 | భూపాల్ ఆర్ మాధవి |
| 6 | జూబ్లీహిల్స్ | 103942523476 | చిందల ఎస్ రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్